క్లుప్తంగా

నిజాంషుగర్స్ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలి



ఖలీల్‌వాడీ: నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు నిధులను కేటాయించి, ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆయన బోధన్‌లోని ఫ్యాక్టరీని సందర్శించి, పరిస్థితులను పరిశీలించారు. రమేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని ప్రభుత్వ ఆధీనంలో తీసుకొని నడిపిస్తామని హామీ ఇచ్చి, విస్మరించారన్నారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నాయకులు శంకర్‌గౌడ్, వెంకటేష్, గంగాధర్, నన్నేసాబ్, గంగాధరప్ప, కుమారస్వామి, గోపి పాల్గొన్నారు.

బాయిలింగ్ ఫ్యాక్టరీ నిలిపివేయాలి



జక్రాన్‌పల్లి: తమ గ్రామంలోని పసుపు ఆకు బాయిలింగ్ ఫ్యాక్టరీని నిలిపివేయాలని కలిగోట్ గ్రామ దళితులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం జక్రాన్‌పల్లి తహసీల్దార్ కార్యాలయానికి తరలివచ్చి, నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీని ఆనుకుని ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం వల్ల అందులో నుంచి వెలువడే పొగ, వ్యర్థాల వల్ల తమకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్యాక్టరీని నిలుపుదల చేయాలని తహసీల్దార్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వండి



సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వెంటనే సాల్కర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8వేల కోట్లు ఇవ్వాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నరేందర్, గణేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని, ఇప్పటికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఎస్‌కే అషూర్, అనిల్‌కుమార్, చందు, నిఖిల్, మహిపాల్, నాగేష్, రంజాన్, నసీర్, సంతోష్ ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) నిజామాబాద్ డివిజన్ ఏడో మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షురాలిగా వేల్పూర్ లక్ష్మీ, ఉపాధ్యక్షురాలిగా అనంతలక్ష్మీ, ప్రధానకార్యదర్శిగా రాధా, సహాయకార్యదర్శిగా రజిత, కోశాధికారిగా అనూజ, కార్యవర్గ సభ్యులుగా బండమీద లత, శైలజ, రాణి, సరోజన, నీలం లక్ష్మీ, సంజన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పలు అంశాలపై తీర్మానాలు చేశారు. పిట్ల సరిత, తదితరులు ఉన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటాం

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటామని నగర కార్పొరేషన్ కమిషనర్ మంద మకరందు తెలిపారు. ఈనెల 1న సాక్షిలో 'నగరంలోని అక్రమ వెంచర్లపై చర్యలేవి' అనే కథనం ప్రచురితమైంది. ఈకథనానికి కమిషనర్ స్పందించారు. బోధన్‌రోడ్డులోని ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్ సమీపంలోని అనధికార లేఅవుట్ స్థలాన్ని పరిశీలించినట్లు సోమవారం తెలిపారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ చేసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ 2020 స్కీమ్ ప్రకారం అనధికార, అక్రమ లేఅవుట్‌పై సకాలంలో చర్యలు తీసుకుంటామన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

ఇందల్వాయి: ఇందల్వాయి బస్టాండ్‌లో సోమవారం సీసీ కెమెరాలను డిచ్‌పల్లి సీఐ మల్లేష్, డిపో మేనేజర్ సచితానందతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా దాత అనిల్ కుమార్ గౌడ్‌ను సీఐ అభినందించారు.




నగరంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' ర్యాలీలో పాల్గొన్న మేయర్ నీతూకిరణ్, కమిషనర్ మకరందు, కార్పొరేటర్లు, విద్యార్థులు.. నగరవాసులకు మొక్కల పంపిణీ

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, మేయర్ దండు నీతూకిరణ్
- ప్రారంభమైన 'స్వచ్ఛదనం-పచ్చదనం'

సాక్షి నెట్‌వర్క్: ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ అంకిత్, మేయర్ నీతూకిరణ్ వేర్వేరుగా పిలుపునిచ్చారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా నగరంలో మేయర్ నీతూకిరణ్, మున్సిపల్ కమిషనర్ మందమకరందు, అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. అలాగే ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెత్త రహిత నగరం కోసం ప్రజలందరూ సహకరించాలని, తడి-పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు.



అర్గుల్ గ్రామంలో మొక్క నాటి, నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్, జక్రాన్‌పలి మండలం అర్గుల్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అంకిత్ పాల్గొని, మొక్కలు నాటారు. అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా సంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇందల్‌వాయి మండలంలోని చంద్రయన్ పల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారి ఐఏఎస్ అశోక్ రెడ్డి పర్యటించారు.



చంద్రాయన్‌పల్లి గ్రామంలో అధికారులతో మాట్లాడుతున్న నోడల్ అధికారి అశోక్‌రెడ్డి

స్థానిక అధికారులతో మాట్లాడి, పలు సూచనలు, సలహాలు చేశారు. అలాగే అన్ని మండలాలు, గ్రామాల్లోనూ స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి 'స్వచ్ఛదనం-పచ్చదనం'పై ర్యాలీలు నిర్వహించారు. ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించి, మొక్కలను పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో పరిసరాలను శుభ్రం చేయించారు. ఆయా మండలాల తహసీల్దార్లు, ప్రత్యేకాధికారులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ మండలం హుస్సేన్‌నగర్‌లో..



దుబ్బాక గ్రామంలో..



బర్ధిపూర్‌లో..



మంచిప్ప గ్రామంలో..



శ్రీనగర్ గ్రామంలో..



నిజామాబాద్ నగరంలో..



డిచ్‌పల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



గుండారం గ్రామంలో..



న్యాల్‌కల్‌లో పరిసరాలు శుభ్రం చేయిస్తున్న అధికారులు

బీడీ కార్మికులకు రూ.4వేలు పింఛను ఇవ్వాలి

డిచ్‌పల్లి: బీడీ కార్మికులకు వెంటనే రూ.4వేల పింఛన్ అందించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద వారు బీడీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా బీడీకార్మికులకు నెలకు రూ.4వేలు పింఛను అందజేయాలన్నారు. ఆరు గ్యారంటీలను తక్షణం అమలు చేయాలన్నారు. రేషన్ కార్డులు లేనివారికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, నాయకులు కిషన్, సాయాగౌడ్, మురళి, గంగాధర్, మోహన్, లలిత, అమూల్య, లక్ష్మీ, బుచ్చవ్వ, అనిత, మమత, సుజాత, లావణ్య, పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న బీడీ కార్మికులు

త్వరలో ఆర్యవైశ్య మండల కమిటీల ఎన్నికలు



నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్య వైశ్య మండలాలకు నూతన కమిటీల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మోటూరి మురళి గుప్తా తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల కార్యవర్గములను రద్దు చేసినట్లు తెలిపారు. నూతనంగా అన్ని మండలాల ఎన్నికలు నిర్వహించడానికి సెప్టెంబర్ 25లోగా జాబితాను సిద్ధం చేస్తామన్నారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి జిల్లాలో ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు పోల సుధాకర్ గుప్తా (ఆర్మూర్), మాంకాళి విజయ్ కుమార్ గుప్తా (నిజామాబాద్), చిదుర మాణిక్యం గుప్తా(నిజామాబాద్), చిదుర ప్రతాప్‌గుప్తా(బోధన్) ఉంటారన్నారు. సభ ప్రతినిదులు జవ్వాజి భూమయ్య గుప్తా, చిదుర శ్రీనివాస్ గుప్తా, కాపర్తి విఠల్ గుప్తా, గరిపల్లి ప్రవీణ్ కుమార్‌గుప్తా, సిద్దంశెట్టి విజయ్ కుమార్ గుప్తా, వడకంటి సంతోష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు అమృతం లాంటివి




ఘన్‌పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది.. నగరంలో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న సిబ్బంది

డిచ్‌పల్లి: బిడ్డకు తల్లి ముర్రుపాలు అమృతంలాంటివని ఘన్‌పూర్ పల్లె దవాఖానా వైద్యుడు అరుణ్ కుమార్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని ఘన్‌పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు అరుంధతి, శైలజ, రజిత, శారద, సవిత, జ్యోతి, నుస్రత్, ఆశా కార్యకర్తలు వనిత, లక్ష్మి, అరుణ, సవిత పాల్గొన్నారు.

నగరంలో..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ షప్రాత్‌ఉన్నీసా ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఉన్నారు.

సంక్షిప్తం

పాఠశాలకు బెంచీల వితరణ

డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు సోమవారం హైదరాబాద్‌కు చెందిన పారిశ్రామికవేత్త దయానంద్‌రెడ్డి 50 డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేసినట్లు హెచ్ఎం సీతయ్య తెలిపారు. దయానంద్‌రెడ్డికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: సిరికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి రక్షిత్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీడీ కిషన్ సోమవారం తెలిపారు. ఈ నెల 7న సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరుగనుండగా, పరుగుపందెం పోటీల్లో విద్యార్థి పాల్గొంటాడని తెలిపారు. పాఠశాలలో రక్షిత్‌ను వారు అభినందించారు.

కాసర్ల నరేష్‌రావుకు అభినందన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు రాష్ట్రస్థాయి సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఈసందర్భంగా సోమవారం ఆయనను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఆగస్టు 10న హైదరాబాద్‌లో ఆయన పురస్కారాన్ని అందుకోనున్నారు.

విద్యార్థులకు 'రాజ్యాంగ' పుస్తకాల పంపిణీ

నిజామాబాద్‌నాగారం: నగరంలో సోమవారం నిజామాబాద్ డీసీఈబీ సెక్రటరీ సీతయ్య జన్మదినం సందర్భంగా స్నేహ సొసైటీ రూరల్ రీకన్‌స్ట్రక్షన్‌లో విద్యార్థులకు భారత రాజ్యాంగ ప్రవేశ పుస్తకాలు, స్నాక్స్ పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ సాయికుమార్, హెచ్ఎం యూనియన్ ప్రెసిడెంట్ మోహన్, సురేష్, బాలరాజు, రమేష్, కృష్ణగౌడ్, పోచన్న పాల్గొన్నారు.

రావుట్ల జనార్దన్ ఆదర్శప్రాయుడు

సుభాష్‌నగర్: జిల్లాలో లక్షలాదిగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతున్న రావుట్ల జనార్దన్ అందరికీ ఆదర్శప్రాయుడని మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ప్రజాహృదయం సంస్థ అధ్యక్షుడు దైద వెంకన్న, ప్రకృతి ప్రేమికుడు వెంకటయ్య కొనియాడారు. 15 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుతూ, అడవుల్లో సీడ్‌బాల్స్ చల్లుతున్న రావుట్ల జనార్దన్‌కు సోమవారం మహబూబాబాద్‌లో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన సేవలను వక్తలు కొనియాడారు.

సర్వాయి పాపన్న చరిత్రను భావితరాలకు అందించాలి

నిజామాబాద్‌అర్బన్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను భావితరాలకు అందించాలని జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్ అన్నారు. పాపన్న పేరిట పోస్టల్ కవర్‌ను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

తల్లిపేరుతో మొక్క నాటిన ఎన్‌సీసీ కేడెట్లు



డిచ్‌పల్లి: ప్రధాని పిలుపు మేరకు సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామ హైస్కూల్ ఎన్‌సీసీ కేడెట్లు తల్లి పేరుతో మొక్క నాటేందుకు సిద్ధమయ్యారు. మొక్కలను ఇంటికి తీసుకెళ్లి తమ తల్లితో కలిసి మొక్కను నాటారు. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ ఖత్రి, హెచ్ఎం గోవర్ధన్, సిబ్బంది, కేడెట్లు ఉన్నారు.

నేటి చిత్రం..



మురుగునీటితో నిండిపోయిన డ్రైయినేజీ

డ్రైయినేజీ శుభ్రం చేయరూ!

నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని హరితహోటల్, కవిత కంప్లెక్స్ సమీపంలోని డ్రైయినేజీ మురుగునీటితో నిండిపోయింది. పూడిక పేరుకుపోవడంతో నీటి పారకం నిలిచిపోయి పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికికాలువను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. -సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆలయాల్లో 'శ్రావణ' పూజలు

నిజామాబాద్‌అర్బన్: శ్రావణమాసం ప్రారంభం కావడంతో సోమవారం నగరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని నీలకంఠేశ్వర ఆలయం వద్ద భక్తులు భారీగా తరలిరావడంతో క్యూలో వేచి ఉండి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అలాగే నగరేశ్వర ఆలయం, మనోకామేశ్వరాలయం, శంభు లింగేశ్వరాలయం, భక్త మార్కండేయ ఆలయంలోనూ భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అలాగే అన్నదానాలు నిర్వహించారు. విశ్వ గాయత్రి యజ్ఞ సమితి ఆధ్వర్యంలో ఇంటింటి గాయత్రి యజ్ఞం కార్యక్రమాన్ని రామగిరి సుదర్శన ముని నిర్వహించారు.



మార్కండేయ మందిరంలో ప్రత్యేక అలంకరణలో శివలింగం



నగరేశ్వరాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని లొంక క్షేత్రంతోపాటు లక్ష్మీనారాయణ స్వామి ఆలయం, తాళ్లరామడుగు రామాలయంలో, కొండూర్‌లోని రామాలయం, శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. లొంక క్షేత్రంలో సిరికొండ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్షాలు కురిపించాలని వరద పాయసం పోశారు. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు.




లొంకలో భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయకమిటీ సభ్యులు.. పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సమాచారం..

నేడు నగరంలో కరెంట్ కోత

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంజీవయ్య కాలనీ, దుబ్బ ఏరియా, అంబేద్కర్ కాలనీ శివాజీ చౌక్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందన్నారు. లలితా మహల్ కమాన్, శివాజీ చౌక్, ఓల్డ్ విజయలక్ష్మి టాకీస్ ప్రాంతాలలో మధ్యాహ్నం 1 గంటల నుంచి 5.30 వరకు కరెంట్ కోత ఉంటుందన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,100	వెండి (కిలో)	87,600
22 క్యారెట్స్	67,432	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	35	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	50	70	బీట్‌రూట్	35	60
పాలకూర	70	90	కరివేపాకు	50	70
మెంతికూర	50	80	చామగడ్డ	60	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బడ్డీ (తెలుగు) - 1.35, 7.30 అరోన్ (హిందీ)- 4.30, 10.20
స్క్రీన్-2	కల్కి 2898 2డీ (తెలుగు) - 10.25, 1.30, 10.30 రాయన్ (తెలుగు) - 4.50, 7.40
స్క్రీన్-3	రాయన్ (తెలుగు) - 1.20, 10.45 కల్కి-2898 ఏడీ - 4.10, 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00, 4.45, 10.30, - కల్కి 2898 ఏడీ (3డీ తెలుగు) - 1.00, శివంభజే (తెలుగు) - 7.45
స్క్రీన్-2	శివంభజే (తెలుగు)- 10.50, 4.35, 10.20, బడ్డీ (తెలుగు)- 1.35, 7.20
స్క్రీన్-3	అరోన్ (హిందీ) - 10.20, 7.00, 10.10, విరాజి (తెలుగు) - 1.30, అలనాటి చంద్రుడు (తెలుగు) - 3.50
స్క్రీన్-4	లారీ (తెలుగు)-10.05, రాయన్ (తెలుగు) - 1.50, తిరగబడరసామీ (తెలుగు) - 5.00, ఉషాపరిణయం (తెలుగు) - 7.35, యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 10.40
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	తిరగబడిరసామీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)